LV Prasad Eye Institute

# దృష్టి మరియు ధారణీయ అభివృద్ధి లక్ష్యాలకు అంకితమైన మొట్టమొదటి భౌగోళిక పరిశోధనా కార్యక్రమంలో ఎల్విపిఇఐ భాగస్వామ్యం

*బాల్యంనుంచి వృద్ధాప్యంవరకూ మెరుగైన జీవితాన్ని ప్రోత్సహించడంలో కళ్ళద్దాల ప్రభావాన్ని పరిశీలించే ఇంజిన్ నాలుగు దేశాల ట్రయల్స్ పరంపరను కలిగి ఉంటుంది*

అల్ప మరియు మధ్య-ఆదాయ దేశాలలో ధారణీయ అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ప్రపంచస్థాయిలో దృష్టి సంరక్షణ ప్రభావాన్ని పరిశోధించడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ క్వీన్స్ యూనివర్సిటీ ఆఫ్ బెల్ఫాస్ట్ సహకారంతో, యూఎస్ఏ, యూకె, వియత్నాం, బంగ్లాదేశ్, జింబాబ్వే మరియు భారతదేశంనుంచి దాదాపు 30 ఇతర భాగస్వాములతో ఒక అధ్యయనాల పరంపరపై పనిచేస్తున్నది. అధ్యయనానికి వెల్కం ట్రస్ట్ మరియు చెన్ ఎట్-సెన్ ఫామిలీ ఫౌండేషన్ £3.5 మిలియన్ల ఆర్థిక సహకారాన్ని అందించాయి.

2.2 బిలియన్ ప్రజలను ప్రభావితం చేస్తున్న అల్పదృష్టి ప్రపంచంలోనే అత్యధికంగా చికిత్స చేయని వైకల్యం. భారతదేశంలో దాదాపు 8.8 మిలియన్ ప్రజలు అంధులు మరియు మరో 47 మిలియన్ ప్రజలకు దృష్టి వైకల్యాలు ఉన్నాయి. ప్రపంచమంతటా 70% అంధత్వం నివారించగలిగినది. యూకేలోని క్వీన్స్ యూనివర్సిటీ ఆఫ్ బెల్ఫాస్ట్ (క్యూయుబి)కు చెందిన ప్రొఫెసర్ నాథన్ కాంగ్డన్ మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ)కు చెందిన డా రోహిత్ ఖన్నాల నేతృత్వంలో వివిధ యూనివర్సిటీలు, పాఠశాలలు, ప్రభుత్వేతర సంస్థలు, సామాజిక ఆరోగ్య సంస్థలు, ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, సంస్థలు మరియు రోగి బృందాలు బహుళ-విభాగ అధ్యయన బృందంలో భాగంగా ఉన్నారు. ఎల్విపిఇఐనుంచి సీనియర్ సామాజిక ఆరోగ్య నిపుణులు డా శ్రీనివాస్ మర్మముల మరియు శ్రీమతి ఆశాలత మెట్ల మరియు సీనియర్ రెటీనా కన్సల్టెంట్ డా రాజా నారాయణన్ కూడా అధ్యయనంలో భాగంగా ఉన్నారు. భారతదేశంనుంచి ఇతర సహకారులలో బెంగళూరులోని నిమ్హాన్స్ నుంచి డా సువర్ణ అల్లాడి, న్యూఢిల్లీలోని జార్జి ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఇండియానుంచి డా పల్లబ్ మౌలిక్ మరియు అల్జైమియర్స్ అండ్ రిలేటెడ్ డిజార్డర్స్ సొసైటీ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ డెక్కన్ ఛాప్టర్ నుంచి శ్రీ శశిధర్ కొమరవోలు కూడా ఉన్నారు.

"ఇంజెన్ (ఐకేర్ నర్చర్స్ గుడ్-హెల్త్, ఇన్నోవేషన్, డ్రైవింగ్-సేఫ్టీ అండ్ ఎడ్యుకేషన్) అని పిలువబడే ఇది ఒక ఐదు-సంవత్సరాల ప్రాజక్ట్. అత్యుత్తమ నాణ్యతగల పరిశోధనా ఫలితాలద్వారా ప్రభావితం చేసి శాశ్వత విధాన మార్పును నడపడానికి మరియు అల్ప మరియు మధ్య-ఆదాయ దేశాలలోని ప్రజలలో జీవన నాణ్యత మెరుగుపరచడం సాధించడానికి ఇది రూపొందించబడింది. ఇంజిన్లో భారతదేశం, వియత్నాం, బంగ్లాదేశ్ మరియు జింబాబ్వేలోని బాల్యంనుంచి వృద్ధాప్యంవరకూ మెరుగైన జీవితాన్ని ప్రోత్సహించడంలో మరియు బహుళ ధారణీయ అభివృద్ధి లక్ష్యాలపై (ఎస్డిజిలు) ప్రభావాన్ని పరీక్షించడానికి నిర్వహించిన నాలుగు పరిశోధనా ట్రయల్స్ ఉన్నాయి," అన్నారు

డా రోహిత్ ఖన్నా, డైరెక్టర్, గుళ్ళపల్లి ప్రతిభా రావు ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ రూరల్ ఐ కేర్ (జిపిఆర్ ఐకేర్), ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.

**ఈ అధ్యయనంలో భాగమయిన నాలుగు పరిశోధనా ప్రాజెక్టులు:**

- క్లెవర్ (కాగ్నిటివ్ లెవెల్ ఎన్హాన్స్మెంట్ త్రూ విజన్ ఎగ్జామ్స్ అండ్ రిఫ్రాక్షన్) – ఇది ప్రస్తుతం నిర్వహణకై జాతీయ జిడిపిలో 1.5% వినియోగించుకుంటున్న చిత్తచాంచల్యం నివారణకై అందుబాటులో ఉండగల, తక్కువధర మార్గాలను కనుగొనే భారత ప్రభుత్వ ప్రణాళికకు మద్దతునిస్తుంది. ఈ ప్రాజెక్ట్ వెల్కం ట్రస్ట్ ఇండియా అలయన్స్ నిధులు సమకూర్చిన వృద్ధాశ్రమాలలో చేసిన ప్రాజెక్ట్ పై నిర్మితమైనది.
- స్టేబుల్ (స్లాషింగ్ టూ-వీలర్ యాక్సిడెంట్స్ బై లెవెరేజింగ్ ఐకేర్) – సరిచేయని హ్రస్వదృష్టి మరియు యువతలో మోటర్ సైకిల్ క్రాష్లనే జంట అంటువ్యాధులతో పోరాడటానికి ఇది వియత్నాం రవాణా మంత్రిత్వశాఖతో సహా స్థానిక భాగస్వాములకు మద్దతునిస్తుంది.
- జీల్ (జింబాబ్వే ఐకేర్ అండ్ లర్నింగ్): ఏవిధంగా వినూత్న, తక్కువధర కంటిపరీక్షతో దీర్ఘదృష్టి పిల్లలను లక్ష్యంగా చేసుకోవడం కార్యక్రమ విద్యాప్రభావాన్ని పెంచుతుందో తెలుసుకోవడంలో ప్రస్తుతం జింబాబ్వే ప్రభుత్వ జాతీయ పాఠశాల దృష్టి ప్రాజెక్ట్ అమలుచేస్తున్న స్థానిక భాగస్వాములతో కలిసి పనిచేస్తుంది.
- త్రిఫ్ట్ (ట్రాన్స్ఫార్మింగ్ హౌస్హోల్డ్స్ విత్ రిఫ్రాక్షన్ అండ్ ఇన్నోవేటివ్ ఫైనాన్షియల్ టెక్నాలజీ): - ఇది ఉచితంగా కళ్ళద్దాలు ఇచ్చి, అపరిచితమైన స్మార్ట్ ఫోన్లను మెరుగుగా వాడుకోవడంలో సహాయపడటానికి శిక్షణ ఇవ్వడంద్వారా వృద్ధులకు అన్ని సామాజిక భద్రత నికర చెల్లింపులను డిజిటైజ్ చేసి, తద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం మెరుగుపరిచే బంగ్లాదేశ్ ప్రభుత్వ వినూత్న మరియు ముందుచూపు ప్రణాళికను ఉపయోగించుకుంటుంది.

**ఈ క్రిందివాటిపై దృష్టి పెట్టబడింది:**

- ప్రపంచవ్యాప్తంగా పిల్లలు మరియు యువతలో మరణాలకు ప్రధాన కారణమైన రోడ్ ట్రాఫిక్ గాయాలను తగ్గించడం
- ఏ ఇతర భౌగోళిక ప్రాంతంకన్నా ఆఫ్రికాలో అత్యధిక స్థాయిలో ఉన్న దీర్ఘ-దృష్టి కలిగిన మిలియన్ల ఆఫ్రికన్ పిల్లలలో అభ్యాసాన్ని మెరుగుపరచడం
- అల్పదృష్టితో అవస్థ పడుతున్న వృద్ధులలో అభిజ్ఞా క్షీణత మరియు చిత్తవైకల్యం ప్రారంభాన్ని మందగింపజేయడం. అభిజ్ఞా క్షీణత మరియు చిత్తవైకల్యానికి నిరూపించబడిన నివారణా వ్యూహాలు అత్యంత అవసరం మరియు వాటి సంభవాన్ని దాదాపు 41% తగ్గించవచ్చు.
- బంగ్లాదేశ్ లో ప్రస్తుతం మూడింటిలో రెండువంతుల వయోజనులు ఆర్థిక సేవలనుంచి మినహాయించబడినందువలన, స్మార్ట్ ఫోనులలో ఆన్లైన్ బ్యాంకింగ్ ను వయోవృద్ధులు ఉపయోగించడంలో సహాయపడటంద్వారా ఆర్థిక స్వాతంత్రాన్ని మెరుగుపరచడం

“నిర్ణయకర్తలకు అత్యధిక నాణ్యతగల ఆధారాలు అవసరం. కళ్ళద్దాలు చైనాలో పాఠశాల ప్రదర్శనను మరియు భారతదేశంలో పనిచేసే స్థానంలో ఉత్పాదకతను మెరుగుపరుస్తాయని సూచించిన మా మునుపటి అధ్యయనాలు ప్రపంచమంతటా ప్రభుత్వ మరియు పరిశ్రమల నేతృత్వంలోని దృష్టి కార్యక్రమాలను ప్రోత్సహించాయి. ఈ ప్రాజెక్ట్ ఇలాంటి విధాన చర్యను నడిచేటట్లు నిర్ధారించడానికి, జీవితాలు మార్చడానికి మరియు ఈ నాలుగు దేశాలు మరియు ఇతర దేశాలలో ఎస్డిజిలు సాధించడంలో సహాయపడటానికి విద్యా, పౌర సమాజం మరియు ప్రభుత్వంలో ఇంజిన్ స్థానిక భాగస్వాములు సముచిత స్థితిలో ఉన్నారు,” అంటున్నారు అధ్యయన ప్రధాన పరిశోధకులు ప్రొఫెసర్ నాథన్ కాంగ్డన్, క్వీన్స్ యూనివర్సిటీ బెల్ఫాస్ట్ మరియు ఆర్బిస్ ఇంటర్నేషనల్ లో డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్

“ప్రపంచవ్యాప్తంగా 5 మరియు 29 వయస్సుల మధ్యవారి మరణాలకు ట్రాఫిక్ ప్రమాదాలు ప్రధాన కారణం. అక్కడ కేవలం 60% వాహనాలు మాత్రమే అల్ప మరియు మధ్య-ఆదాయాలలో ఉండగా, 90% ట్రాఫిక్ మరణాలు సంభవిస్తున్నాయి. ఉపయోగించేవారి దృష్టి సంబంధిత సవాళ్ళను, ముఖ్యంగా కోవిడ్ సమయంలో, విజయవంతంగా ఎదుర్కోగలిగితే, వృద్ధులకు ఈ-బ్యాంకింగ్ ద్వారా భద్రంగా నికర చెల్లింపులు చేసే బంగ్లాదేశ్ వినూత్న వ్యూహాన్ని ఒక ఆదర్శ నమూనాగా అనేక ఇతర దేశాలకు ప్రపంచ బ్యాంక్ మరియు ఇతరులు సూచిస్తున్నారు. భారతదేశం మరియు వియత్నాంలలో జరుగుతున్న అధ్యయనం ఆ రకమైనవాటిలో మొట్టమొదటి ట్రయల్స్. తక్కువధర అల్పదృష్టి సంరక్షణ ఏవిధంగా వయస్సుతోపాటు అభిజ్ఞా క్షీణత వేగాన్ని తగ్గించగలదో మరియు అల్ప వనరుల నేపథ్యంలో సురక్షిత మార్గాలలో అందించగలదో ఇది పరీక్షిస్తుంది,” అని జోడించారు డా ఖన్నా.

“కళ్ళద్దాల ఆవిష్కరణనుంచి 700 సంవత్సరాల తరువాతకూడా, అల్పదృష్టి ఇప్పటికీ ప్రపంచంలోనే అతి పెద్ద వైకల్యం. అది ఇంకా దిగజారుతున్నది. ఈ అడ్డంకిని అధిగమించకుండా, మనం ధారణీయ అభివృద్ధి లక్ష్యాలను ఎప్పటికీ పూర్తిచేయలేము. జీవితకాలమంతా మరియు అభివృద్ధి ఎజండా సమయమంతా దృష్టిని సరిచేయడం ప్రాముఖ్యతను రుజువు చేయడంలో ఈ పరిశోధనా కార్యక్రమం ఒక వాటర్ షెడ్ క్షణాన్ని సూచిస్తుంది,” అంటూ ముగించారు జేమ్స్ ఛేన్, ఛేన్ ఎట్ సెన్ ఫామిలీ ఫౌండేషన్.